# మైడియర్ స్వాతి

క్లైనం అన్నపూర్ణాదేవి

పెళ్ళిచూపుల నిమిత్తంగా విజయ్ హైదరాబాద్ వస్తున్నట్టు ఉత్తరం రాశాడు.

ఆ వార్తముందు నాకు చాలా ఉత్సాహాన్ని కలిగించింది. ఇద్దరం ఒకే వయసు వాళ్ళం. ఒకే ఊరి వాళ్ళం. ప్రాణ స్నేహితులం. విజయ్ సంపన్నమైన కుటుంబంలో పుట్టాడు.

యం బి.బి.యస్ పూర్తి చేసి అమెరికా వెళ్ళి వచ్చాడు.

విజయ్‌కి డబ్బు, హోదానే కాదు. అందం, చూడగానే ఆకర్షించగల మంచి పర్సనాలిటీ వున్నాయి. విజయ్ పెండ్లి చేసుకొంటున్నాడంటే ఆ అమ్మడు కూడా అందమైందే అయి ఉండాలి. అది రూలు.

విజయ్‌తో నన్ను నేను పోల్చి చూసుకుంటే దీపం ముందు దివిటీ అనే చెప్పాలి. ఏదోమామూలుగా డిగ్రీ సంపాదించి, బాంకులో క్లర్క్‌గా జీవితాన్ని సాగిస్తున్నాను. అదీ కాక సొంత ఊళ్ళో నా మీద ఆధారపడి వున్న నా తల్లీతండ్రీ చెల్లీ వున్నారు. ఇంటికి పెద్ద కొడుకుగా పుట్టడం కంటే అడవిలో మానై పుట్టడం సుఖం అంటారు. అది నిజమేనేమో! జీవితంలో నీవెప్పుడు స్థిరపడాలనుకుంటున్నావ్? అని ఉత్తరంలో విజయ్ వేసిన ప్రశ్న నన్ను అశాంతికి గురి చేస్తోంది.

నాకంటే ముందు నా చెల్లెల్ని ఓదారి చేయవలసిన వాడిని. ముందుగా నేనే ఎక్స్‌ట్రామెంబర్ని తెచ్చుకోను?

నా ఆలోచనలకి నన్ను నేనే తిట్టుకొన్నాను. నాకు మాత్రం తక్కువేమిటన్న అహం నన్ను ఆవహించింది.

కానీ అనుకొంటే సరా?

విజయ్ విజయే!

నేను నేనే!

విజయ్ పైన నాకు తెలీకుండానే అసూయ రగులుకుంటోంది.

షర్టు, పాంటు హాంగర్‌కేసి, లుంగీ కట్టుకొని మంచంమీద పడుకొన్నాను. ఇదివరకెప్పుడూ నేనెవరితోనూ పెళ్ళిచూపులకి వెళ్ళలేదు. కానీ విజయ్‌తో పాటు తొలిసారి తోడుగా వెళ్ళబోతున్నాను. విజయ్ ఎంత అదృష్టవంతుడు. జీవితంలో స్థిరపడిపోతున్నాడు.

మరి నేను? నా జీవితంలోకి రాబోయే ఎవరో తెలియని లైఫ్ పార్టనర్ గురించి కలలోకి జారిపోవాలనిపిస్తోంది.

కానీ నిద్ర రావడంలేదు. ఒంటరితనం... అశాంతి నన్ను పిండేస్తోంది.

నా కళ్ళముందు ఓ ఆకృతి లీలగా మసిలింది. నరాలు జివ్వుమన్నాయి. పిడికిలి బిగించి కళ్ళు మూసుకున్నాను.

* * *

మర్నాడు అనుకొన్నట్టుగానే విజయ్ వచ్చాడు.

మధ్యాహ్నం మూడు గంటలకి పెళ్ళికూతుర్ని చూడ్డానికి బయలుదేరాం.

విజయ్‌ని చూస్తుంటే నాకెందుకో జలసీ కలిగింది. వాడు ఇప్పుడు మరీ అందంగా తయారైపోయాడు. సీమ సరుకుకొట్టి మంచి రంగొచ్చాడు వెధవ అనుకున్నాను.

అయితే మగాడినై వుండి, తోటి స్నేహితుడు వేసుకున్న చొక్కాదగ్గర్నుంచీ, కాలికేసుకున్న సాక్స్‌వరకూ ఆడదానిలా ఆలోచించడం నాకే వక్రంగా అనిపించింది. నా వెధవ ఆలోచనలకి స్వస్తిచెప్పి విజయ్‌తో మాటల్లోకి దిగాను.

"విజయ్, ఆ అమ్మాయి ఫొటో వుందన్నావుగా! ఓసారి చూపించకూడదా?" అడిగాను.

విజయ్ నవ్వేడు.

"కథ జోరుగానే వుంది. లేకపోతే నాకంటే నీకే ఆత్రంగా వుందే!" అన్నాడు విజయ్.

"అలాని కాదు"

"నీ మొహం! ఫొటో చూస్తే ముందే నీకో ఇంప్రెషన్ ఏర్పడిపోతుంది. అంచేత అసలు కాస్తినే చూద్దువుగానీ, కొంత ఓపికపట్టు" అన్నాడు.

మాటల్లోనే కారు ఓ బిల్డింగ్‌ముందు ఆగింది. ఇంటికి వున్న నేమ్ ప్లేట్ చూసి అదిరిపడ్డాను.

'డాక్టర్ నిరంజన్‌రావు, యం.బి.బి.యస్'.

కొంతవరకు అర్థమైంది. కథ నా పరిధిలోకి వస్తోంది. అయితే నాలోని కలవరపాటుని విజయ్‌కి కనబడనీయకుండా వాడితోపాటు లోపలకి నడిచాను.

డాక్టరుగారు సాదరంగా మమ్మల్ని లోపలికి ఆహ్వానించేరు.

విజయ్ ఫాదర్, డాక్టర్‌గారు కబుర్లలో పడ్డారు. కానీ నా ఆలోచనలు వేగంగా పరుగులు దీస్తున్నాయి.

వధువు నేను ఊహించిన మనిషేగనక అయితే ఆమె నన్నుచూసి కలవరపడితీరాలి. నా ప్రజన్స్ వల్ల విజయ పెళ్ళికి ఆటంకం కలగదుకదా అన్న భయంకూడా కలిగింది.

తలెత్తి చూశాను. ఎదురుగా డోర్ కర్టెన్‌ని తొలగించుకొని కాఫీ ట్రేతో ఓ అమ్మాయి వచ్చే ముందుగా, ఆమె కట్టుకొన్న చీర కొలూకూ కుచ్చెళ్ళు ముందుగా అగుపించేయి.

లేత వైలట్ కలర్ ఫారెన్‌నైలక్స్ చీరమీద నల్లని పెద్ద పువ్వులు ఎంబ్రాయిడరీ చేసిన చీర, మాచింగ్ బ్లౌజ్ కుచ్చెళ్ళకీ, బ్లౌజ్‌కి మధ్య తెల్లని పొట్ట, సూర్యుని లేత కిరణాలుపడి మెరుస్తోన్న పాలసముద్రపు అంచులావుంది. ఆభరణాలేమి పెట్టుకోలేదు. చాలా సింపుల్‌గా వుంది.

**నెల గడిచిపోయింది. రోజూ రాత్రిపూట మాధురిని గమనించడం, ఆమెను గురించిన ఆలోచనలతో కాలం గడిచిపోతోంది. మాధురి నాతో తరచుగా మాట్లాడుతూనే వుంది. ఆ పూట ధైర్యంచేసి అడిగాను. ఆమె జవాబు....**

నా కళ్ళు చెదిరాయి ఆమె...నేను వూహించిన మాధురి

కాఫీ కప్పులు అందరికీ అందించి నాకూ అందించబోతూ ఆమె క్షణంపాటు కలవరపడింది దానికి తార్కాణంగా కప్పులోంచి కాఫీ తొలిగి నా పాంటుపైన పడింది.

"సారీ" అంది మెల్లగా.

ఆ గొంతులో ఏదో ఆర్ద్రింపు కొట్టొచ్చినట్లుగా ధ్వనించింది.

"నెవర్ మైండ్" అన్నాను.

ఆమె మెత్తగా నడిచివెళ్ళి విజయ్‌కెదురుగా సోఫాలో కూర్చుంది.

నేనోసారి మాధురికేసి చూశాను. నాకు ఉక్రోషంగావుంది.

మాధురి...మాధురి...నా ఆలోచనలు ఫెళ ఫెళమని ఉరిమాయి. స్టాల్లోంచి గుర్రందూకినట్లుగా వెనక్కి పరుగెత్తాయి ఆలోచనలు.

* * *

నేను అద్దెకివుంటున్న గదిగల ఇంటి ఓనర్ తెలివితేటల్ని డబ్బు సంపాదించడానికే ఉపయోగిస్తాడు. హైదరాబాదు నగరంలో ఇంటిసంగతి వదిలేస్తే, కనీసం ఓ వసారాలాంటిది అద్దెకి దొరకడంకూడా బహుకష్టతరమైనదని జగమెరిగిన సత్యం.

ఓ రెండురోజుల క్రితం ఓ కుర్రాడు గదికి అడ్వాన్స్ ఇచ్చి వెళ్ళాడు అయితే ఇంకా మరెవరోవచ్చి ఎక్కువిస్తానంటే వాళ్ళకి నాపక్కగదిని అద్దెకిచ్చేశాడు ఓనరుగారు. ముందు అడ్వాన్స్ ఇచ్చినతనువచ్చి చాలా గొడవచేసినా లాభంలేక పోయింది.

నేనుండేది ఓ చెక్కలమేడ. చాలా పాతకాలం నాటిదనే చెప్పాలి. పైన వున్న హాలును మధ్యగా స్క్రీన్ పెట్టి రెండు గదులుగా చేశాడు. చివరగా వుండే గది నాది: పక్కగది ఈ మధ్యనే ఖాళీ అయింది. ముందుగా కుదుర్చుకొని అవకాశం చెయిజారిన ఆ అభాగ్యుడి స్థానే ఆ గదిలో ప్రవేశించింది. ఓ అందమైన ఆడపిల్లని తెలిసేసరికి ఓ పక్క ఆసక్తి, మరో పక్కన భయం చోటు చేసుకున్నాయి నాలో

రెండురోజులైంది. ఆమెని నేనింకా చూడలేదు. అందగత్తని కింద పోర్షన్లో అతను చెప్పాడు.

"గురు గారూ కంగ్రాచ్యులేషన్స్. సాక్షాత్తు ఊర్వసి స్వర్గంనించి దిగొచ్చి మీ పక్కగదిలో చేరింది. ఓ పట్టు పట్టండి" అని.

నేను నవ్వి వూరుకొన్నాను. బ్రహ్మచారి వెధవని కావడంతో ఆ పిల్లని చూడాలన్న కోరిక బహుమెండుగా పెరిగిపోయింది

పాపం! ఆడపిల్ల. మగాళ్ళ మధ్య ఇలా



ఒంటరిగా నివసించడం ఆడవాళ్ళకి ఎంత కష్టమో నాకు తెలీని విషయంకాదు. ఆమె పట్ల నాకు చాలా జాలి కలిగింది. చూడక పోయినప్పటికి ఆమెకి ఏ విధమైన సాయం అడిగినా చేయాలని నిశ్చయించు కొన్నాను.

గదిలో పడుకొన్నానేగానీ నిద్ర రావడంలేదు. పక్కగదిలో ఒంటరిగా అందమైన అమ్మాయి. ఈ గదిలో ఒంటరిగా నేను. రెండు గదులమధ్యనా

పున్న స్క్రీన్ పీకేయాలనుంది.

ఆ గదిలోంచి ఏమన్నా చప్పుడుగానీ అవు తుందేమోనని చెవులు రిక్కించి విన్నాను. ఊహు గిన్నెల శబ్దంలేదు. అంటే రాత్రిళ్లు అన్నం తినదా? డైట్‌గానీ చేస్తుందా? ఇవే ఆలోచనలు! నిద్ర కరువైపోయింది.

పదిరోజులైంది. రాత్రిగానీ, పగలుగానీ నాకు పక్కగదిలోని ఊర్వశి దర్శనం కాలేదు.

పదకొండో రోజున నేను వరండాలో షేవ్ చేసుకొంటుంది.

"ఎక్స్‌క్యూజ్‌మి. మీరేం చేస్తుంటారు?" మృదువైన కంఠ స్వరం. ఉలిక్కిపడి తల తిప్పాను. బ్లేడు పర్రుమని గడ్డం మీద చీరుకు పోయింది.

అది చూసి కాబోలు పక్కుమని నవ్వింది. నాకు ముందు వళ్ళు మండిపోయింది. కానీ అమె అందాన్ని చూసి మంత్ర ముగ్ధుడినైపోయి—

"నేనాండీ...స్టేట్ బ్యాంక్...," అన్నాను.

"ఐసీ...నేను వర్కింగ్ గర్ల్‌నే. సెక్రటేరి యట్‌లో చేస్తున్నాను. పేరు మాధురి" అంది.

"మీరు ఒంటరిగా వుంటున్నట్టున్నారు. మీ కెక్కడ ఎవరూ లేరా?" అడిగాను.

"మా అమ్మ మా వూళ్లో వుంటుంది. ఉద్యో గం రావడంతో నేను ఒంటరిగా వచ్చాను. అమ్మకి ఆరోగ్యం మంచిదికాదు. అదీకాక సిటీ వాతావర ణం అంతగా పట్టదు. అందుకని..." అంది.

"పాపం, వంటరిగా వుంటూ, వండుకుతింటూ వుండడం కష్టమే" అన్నాను.

"ఏమో! ఈ మగాళ్లువుండే వాతావరణం అంటే ముందుగా భయపడ్డాను. కానీ మీలాంటి మంచివాళ్ళ పక్కగది దొరకడం నిజంగా నా అదృష్టం" అంది నవ్వుతూ మాధురి.

ఆటు తరవాత ఆమె గదిలోకి వెళ్ళిపోయింది.

నాకు గుర్రం ఎక్కినంత ఆనందంగావుంది. నేను నిజంగా లక్కీఫెలోని. అందాలరాశి మాధురి మొదటి పరిచయంతోనే మంచివాడిననే క్రెడిట్ కొట్టేశాను. మాధురిని ఓ పట్టుపట్టేయాలని మనసు నన్ను రెచ్చగొడుతోంది. గదిలో స్క్రీనుకి చిన్న రంధ్రం వుంది. నా గదిలో లైటార్పేసి ఆ రంధ్రంలోంచి ఆమె గదిలోకి చూసి, ఆమెని గమనిస్తుంటే నాలో వెర్రిఆవేశం వస్తోంది కానీ తొందరపడకూడదు. కేసు ఫెయిలవుతోందని సరిపెట్టుకొన్నాను.

ఆమె గదిలో వంట సామాగ్రి అసలులేదు. అంచేత ఆ సాయంత్రం బ్యాంకునుంచి వస్తూ, వస్తూ స్టవ్, కొన్ని గిన్నెలు కొనితెచ్చాను మాధురికోసం. అయితే మాధురి ఏమంటుందో అని భయపడ్డాను. మగాడి బలహీనత ఒక్కొక్కసారి ఇలానే ఉంటుంది. మాధురి ఆ వస్తువులన్నీ చూసి 'ఇదెక్కడి గొడవ'న్నట్టుగా చూసింది. వెంటనే,

"అరె, చాలా శ్రమ తీసుకున్నారే!" అంది. వాటికయిన ఖర్చు ఎంతో అడిగి నాకు డబ్బు లిచ్చేసింది.

నెల గడిచిపోయింది. రోజూ రాత్రి పూట మాధురిని గమనించడం, ఆమెను గురించిన ఆలోచనలతో కాలం గడిచిపోతోంది. మాధురి నాతో తరచుగా మాట్లాడుతూనే వుంది.

ఆ పూట ధైర్యంచేసి అడిగాను.

"సినిమాకి రాకూడదూ!"

నాకేసి అదోలా చూసింది.

"నాకు సినిమాలంటే ఇష్టం వుండదు."



## తెల్సా?

"నా పళ్ళని టూత్ పేస్ట్ అడ్వర్‌టయిజ్‌మెంట్ కి అడిగారు తెల్సా" అంది లత గర్వంగా.

"పేస్ట్ వాడకముందు బొమ్మ కోసమా?" అంది సంధ్య.

-జి. శశిభూషణ్ (గుంటూరు)

"ఏదో సరదాగా. నాకు కంపెనీ ఇస్తారని" అన్నాను.

"కంపెనీ కావాలంటే సినిమాకే వెళ్లాలా? ఇక్కడే మాట్లాడుకోవచ్చుగా" అంది.

"అఫ్‌కోర్స్. అదీనిజమే" అన్నాను.

ఆ పూట మాధురి నాకళ్లకి మరింత అందంగా కనుపించింది. ఆమె నడుంచుట్టూ చేతులువేసి దగ్గరగా తీసుకోవాలనిపిస్తోంది.

"నేను ఊరెళుతున్నాను" అంది మాధురి. నా పక్కనే పెద్ద బాంబు పేలినట్లనిపించింది. మాధురి కొన్ని రోజులపాటు నాకు కనిపించదంటే నా గుండె దడదడ లాడింది.

"ఎందుకు?" నా కిష్టం లేనట్టే అన్నాను.

"పెళ్ళి చూపులట"

ఇంకో బాంబు పేలింది. నాలో ఏదో కంపన.

"మీకప్పుడే పెళ్లా!" అన్నాను.

"అవునట. నాకిష్టం లేదు. ఆ మాటే అమ్మకి చెప్పాలనుకొంటున్నాను." అంది.

"థాంక్ గాడ్." అనుకొన్నాను.

మాధురి మనసు వేరే ఎవరిపైనాలేదు. "కట్నం తీసుకొనే వాళ్ళంటే కూడా చిరాకంది. నా మనసు లోని మాటని మాధురికి చెప్పేయాలి. కట్నం ఎవరికి కావాలి? మాధురి చాలు."

"మధురి" పిలిచాను.

"ఏమిటి?"

"మీతో పర్సనల్‌గా మాట్లాడాలి" అన్నాను.

ఆశ్చర్యం నటించింది ముందు. తర్వాత అంది. "ఇక్కడ వుంది మనిద్దరమేగదా! మాట్లాడండి" అంది నవ్వుతూ.

"ఊహూ ఇక్కడ కాదు" అన్నాను.

"సరే. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి!" అంది.

"సాయంత్రం మనం యూనివర్శిటీ లాండ్ స్కేప్ గార్డెన్ దగ్గర కలుద్దాం!" అన్నాను.

"ఓ.కే." అంది మాధురి.

మీది —రమ



మాధురి నా కోరికని తోసి పుచ్చనందుకు అభినందన పూర్వకంగా చూశాను.

మాధురి గదిలోకి వెళ్ళిపోయింది. సాయంత్రం ఎప్పుడవుతుందాని ప్రతిక్షణాన్నీ లెక్క పెట్టుకొంటూ గడిపేశాను.

నాలుగున్నరవుతుండగా లాండ్ స్కేప్ గార్డెన్ దగ్గరకి చేరాను. అక్కడ లేత నీలం రంగు వోయేల్ పక్కన నీలం రంగు షిఫాన్ చీరలో మెరసిపోతూ మాధురి మరో అర డజను మంది అమ్మాయిలతో నిలబడి వుంది.

నాకు పరిస్థితి అర్థం కాకుండాపోయింది. మాధురి ఓ అడుగు ముందుకేసి

"రండి రవీంద్రగారు" అంది.

నేను అయోమయంగా ముందుకి కదిలాను.

"రవీంద్రగారూ, మీరు ముందు నన్ను క్షమించానంటే మీకు కొన్ని విషయాలు చెప్తాను" అంది మాధురి.

నేను మాట్లాడలేదు. మాధురి ఏదో ఫూల్‌గేమ్ ఆడిందని నాకు అర్థం అవుతోంది.

"సంఘంలో నలుగురు మగాళ్ళ మధ్య ఆడది ఒక్కరాత్రి కూడా ఎవరితోడూ లేకుండా గడపటం కష్టమని మేం పందెం వేశాం. మా మాధురి నెల రోజులు వుండగలనని పందెం వేసింది రవీంద్ర గారు. పందెం వెయ్యి రూపాయలు ప్లస్ ఖర్చులు" అని ఓ అమ్మాయి చెప్పింది.

నా వొళ్ళు మండుతోంది.

"సారీ రవీ, నేను మీకు చెప్పినట్లు వంటరి దాన్ని కాదు. నేను డాక్టర్ నిరంజన్‌గారి డాటర్ని. నాన్నగారు వరంగల్లో వున్నారు. అంచేత నేనిక్కడ హాస్టల్లో వుంటున్నాను. నేను ఉద్యోగం చేయడం లేదు. ఆర్ట్స్ కాలేజీలో చదువుకుంటు న్నాను" అంది.

ఆమె తెగింపుకి జోహార్లు చెప్పక తప్పదు. నేను బుద్ధావతారంగాడినై పోయాను. కనక సరిపోయింది కానీ, ఆమె అదృష్టం బాగోక మరోలా జరిగివుంటే...నా ఒళ్ళు జలదరించింది. ఏంతైనా మాధురి తెగింపుకి నాకు ఆశ్చర్యం కలిగింది. కానీ నేను ఆమెతో ఎన్నో చెప్పాలనుకొన్నాను. నా మనసుని విప్పి ఆమెముందు వుంచాలనుకొన్నాను. కానీ నాకిప్పుడా అవకాశం లేదు. నా ఆశలు నీటి మీద అల్లా తేలిపోయినాయి.

"సోసారీ రవీ, మీకు అన్నీ అబద్దాలు చెప్పాను. మరో గంట తర్వాత హోటల్ అశోకాలో పార్టీ వుంది. మీరు కూడా మాతో వస్తున్నారు" అంది మాధురి.

"రవీంద్రగారు మంచివారు కనక మీ అదృష్టం బాగుంది కనక నెట్టుకొచ్చావు. బడాయి చాలు" అంటూ ఓ అమ్మాయి పర్స్‌తీసి డబ్బు అందించింది మాధురికి.

"ఏమైతేనేం, గెలిచావా లేదా! పోతే మరో ప్రపోజల్ ఏమిటంటే, ఈ డబ్బుతో మనం రవి గారికి మంచి ప్రజంటేషన్ కొనేద్దాం" అంది మాధురి. అందరూ ఓ.కె. అన్నారు.

పార్టీకి అటెండ్ కాక తప్పలేదు. పాలరాతి తాజ్‌మహల్‌ని నాకు ప్రజంట్ చేశారు. అంతే, ఆనాటి నించి మళ్ళీ నేను మాధురిని కలుసుకో లేదు. కారణం మాధురిని నేను ప్రేమించను. ఆమె నాకు అందనంత ఎత్తులో వుంది. ఆమెని చూసి మనసుని ఇంకా చంపుకోలేను. అందుకే నేను తిరిగి మాధురిని కలుసుకోలేదు. అదేకాక మాధురి ప్లే చేసి నన్ను ఫూల్‌ని చేసినట్టుగా భావించాను.

ఆనాటి మాధురి తిరిగి మళ్ళీ ఈనాడు విజయ్‌కి కాబోయే వధువుగా నాకు తారసపడింది. నేనక్కడ కూర్చోలేక బయట పోర్టికోలోకి వచ్చి సిగరెట్ వెలిగించి పక్కగా నడిచి నిల బడ్డాను.

"రవీ"

వెనక్కి తిరిగాను. మాధురి నిలబడివుంది. ఆమె అలా నా వెనకే రావడం ఆశ్చర్యం కలిగించింది.

"ఊ" అన్నాను.

"విజయ మీ ఫ్రెండ్ !" అడిగింది.

"అవును"

"నీకో మాట చెప్పనా?" మెల్లగా అంది మాధురి.

"ఏమిటి?"

"ఆ రోజు నాతో పర్సనల్‌గా మాట్లాడా లన్నారు. గుర్తుందా?"

"ఆ"

"మీరేం మాట్లాడాలనుకున్నారో నేను చాలా వరకు వూహించుకొన్నాను. మీరు చెబుతారని ఆనాడు చాలా ఎదురుచూశాను. కానీ మీరేం చెప్పలేదు. కనీసం ఇంటికైనా వస్తారని చాలా రోజులు ఎదురు చూశాను"

నేను మాధురికేసి అయోమయంగా చూశాను. మాధురి అదోలా నవ్వింది.

"ఆడదానికి తనని ప్రేమించేవాడికన్నా తన కోసం సాహసాన్ని, ధైర్యాన్ని చూపించే మగా డంటే ప్రాణం ఇస్తుంది రవీ! ఏది ఏమైనా మన చిత్రమైన కథలో ముగింపు మనమధ్య దూరాన్నే పెంచేసింది. దయచేసి మళ్ళీ ఎప్పుడూ నాకు కనిపించకు"అని గబగబా లోపలికి వెళ్ళిపోయింది.

మాధురి నన్ను ప్రేమించిందా? ఆమె నాకు దక్కకపోయినా ఆ వొక్కమాట చాలనిపించింది.

ఆ రాత్రి గదిలో ఒంటరిగా కూర్చున్నాను. తాజ్‌మహల్ నన్ను వెక్కిరిస్తోంది.

మాధురి మళ్ళీ ఏదో ప్లే చేసిందనిపిస్తోంది. ఒకటికి రెండుసార్లు ఫూల్‌ని చేసిందనిపించింది.

నిజం.

నాకోసం ఎదురుచూశానంది. పచ్చి అబద్ధం. నేను వెళ్ళకపోయినా, నిజంగా నన్నే ప్రేమించి వుంటే నాకోసం తను వచ్చివుండచ్చు. కానీ మాధురి ఏనాడూ నాకోసం తిరిగి ప్రయత్నించ లేదు.

మాధురి నా ఎదురుగా నిలబడి "మై డియర్ ఫూల్" అని పరిహాసిస్తున్నట్టుగా అనిపించింది.

నాకు కసి పెరిగిపోయింది.

పాలరాతి తాజ్‌మహల్‌లోని చేతుల్లోకి తీసు కుని కసిగా, బలంగా నేలకేసి కొట్టాడు.

ముక్కలు ముక్కలుగా విరిగిన తాజ్...నా మనసులా...గదినిండా చెల్లాచెదురైంది.

'నేనుట్టి ఫూల్నే కాదు. ఇడియట్‌ని కూడా' అనుకొన్నాను.

నాకు ఏడుపొస్తోంది.

భోరుమని ఏడ్చాను.

ఇంకెప్పుడూ ఎవర్నీ, ఏ ఆడపిల్లనీ ప్రేమించ కూడదని నిర్ణయించుకొన్నాను. ✱

వూరుకున్నావా —ప్రసాద్

